క్లుప్తంగా

25 నుంచి శ్రీరామ నామకోటి మహోత్సవాలు

భట్టిప్రోలు: అద్దేపల్లి రామ నామ క్షేత్రంలో జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు 73వ శ్రీరామనామ కోటి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు కొన్నిపాటి భాస్కరరావు, సహాయ కార్యదర్శి కాగిత ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామూహిక పూజలు, శ్రీ సీతారామ కల్యాణం, శ్రీరామ పట్టాభిషేకం, నాలుగు రోజుల పాటు భగవద్గీత పారాయణం, హరికథలు, ఉపన్యాసములు, సంకీర్తనలు జరుగుతాయని పేర్కొన్నారు.

29న షిర్డి సాయి భగవద్గీత గ్రంథావిష్కరణ

భట్టిప్రోలు: ఓలేరు మాజీ సర్పంచ్, ప్రముఖ రంగస్థల నటుడు రవవరపు శ్యామ సుందరరావు వర్ధంతి సందర్భంగా ఆయన రచించిన శ్రీ షిర్డి సాయి భగవద్గీత గ్రంథావిష్కరణ ఈ నెల 29న చేయనున్నట్లు ఆయన కుమారుడు శ్రీనివాసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయిదత్త పీఠం ద్వితీయ పీఠాధిపతి స్వామి రామానంద ప్రభూజీ, ఏపీ మాజీ ఉప సభాపతి డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ గ్రంథావిష్కరణ చేస్తారని పేర్కొన్నారు. గౌరవ అతిథులుగా తెలంగాణ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, జీపీ నాటక కళా పరిషత్ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, బౌద చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం



భట్టిప్రోలు: భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవాలు మంగళవారం భట్టిప్రోలులో ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగపూరితమైన పోరాటాలను నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీఐటీయూ నాయకులు వి. శ్రీనివాసరావు, నాగరాజు, అమ్రేహ్, బాబు పాల్గొన్నారు.

పేదల సమస్యల పరిష్కారానికి సీపీఐ పోరాటం

కర్లపాలెం: పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అనునిత్యం సీపీఐ పోరాటం చేస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్కే కరిముల్లా అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం కర్లపాలెంలో నిర్వహించారు. సీపీఐ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి శవనం హరిబాబు, నాయకులు నాగబాబు, ఆచారి, సాంబయ్య, సింహాద్రి పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

బాపట్ల అర్బన్: బాపట్ల పట్టణంలోని పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో మంగళవారం ఎస్ టూ నీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్, భోజనం పంపిణీ చేశారు. ఫౌండేషన్ సెక్రటరీ తోట రమ్య పావని, జోగి నాని రత్నకుమార్ డైరెక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

నేడు ఈవూరి గణేష్ పరిచయ వేదిక

రేపల్లె రూరల్: పట్టణంలోని పత్తిపాటి సీతారామయోగిని కల్యాణ మండపంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పేర్కొన్నారు.

21 మద్యం బాటిళ్లు సీజ్

కర్లపాలెం: పేరలి గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలపై సెబ్ సీఐ శ్రీనివాసులు మంగళవారం దాడులు నిర్వహించారు. డి.మిస్సమ్మ అనే మహిళ 21 క్వార్టర్ మద్యం బాటిళ్లు గుర్తించి, సీజ్ చేశారు. ఆమెను అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

రంగస్థల నటుడు సుబ్బారావుకు నివాళి

తెనాలిటౌన్: ప్రముఖ రంగస్థల నటుడు ఆరాధ్యుల వెంకట సుబ్బారావు వర్ధంతిని కళాకారులు మంగళవారం నిర్వహించారు. శివాజీ చౌక్ సెంటర్‌లో ఉన్న సుబ్బారావు విగ్రహానికి పలువురు కళాకారులు, ఆయన కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కలాకారులు పాల్గొన్నారు.

1న సినీ సంగీత విభావరి

పాత గుంటూరు: అమరావతి రోడ్డులోని అన్నదాన సమాజంలో నూతన సంవత్సర వేడుకల్ని పురస్కరించుకుని సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక అధ్యక్షుడు మిరియాల ప్రసాదరావు ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో గాయకులు అలనాటి సినీ మధుర గీతాల్ని ఆలపిస్తారని ఆయన పేర్కొన్నారు.

క్రీడా నైపుణ్యతను వెలికితీసే ఆడుదాం ఆంధ్రా



ఐలవరంలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ లలిత కుమారి



గుళ్లపల్లి పాఠశాల మైదానంలో కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు



యాజలిలో రిబ్బన్ కత్తిరించి ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ వనజ, డీపీఓ రాంబాబు



పెరవలి పాఠశాలల షటిల్ ఆడుతున్న కన్వీనర్ సుబ్బారావు

- అట్టహాసంగా ప్రారంభమైన క్రీడా సంబరాలు
- క్రీడాకారుల నుంచి విశేష స్పందన

వేమూరు: గ్రామీణ ప్రాంత క్రీడకారుల నైపుణ్యతను వెలుగులోకి తెచ్చేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించినట్లు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఆయన మంగళవారం ప్రారంభించారు. పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. విద్యార్థులతో క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతంలోని క్రీడకారుల ప్రతిభను గుర్తించేందుకు గ్రామ సచివాలయం స్థాయి నుంచి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సచివాలయానికి ప్రభుత్వం కిట్లను పంపిణీ చేసిందని వివరించారు. క్రీడకారులు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొల్లూరు: వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు మంగళవారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను కొల్లూరు బాలురోన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ఆటల నిర్వహణలో రాజకీయ వివక్షలు లేకుండా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసేలా పర్యవేక్షకులు వ్యవహరించాలని సూచించారు. కొల్లూరు సచివాలయం-1, 2, 3 పరిధిలోని క్రీడాకారులకు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించారు. మండలంలోని 16 సచివాలయాల పరిధిలో 251 పురుష జట్లు, 168 మహిళా జట్లు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖోలో పాల్గొననున్నాయని నిర్వాహకులు తెలిపారు. వేమూరు మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ ఉప్పు శిరీష, జేసీఎస్ మండల కన్వీనర్ అయిల సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు బావిరెడ్డి వెంకట్రామయ్య, అమిరిశెట్టి శ్రీధర్, మండల ప్రత్యేకాధికారి రమణ, ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు, ఈఓ బి.మల్లికార్జున, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో..

భట్టిప్రోలు: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలు పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఐలవరం, సూరేపల్లి, కోనేటిపురం సచివాలయాల పరిధిలో జరిగిన క్రీడలను ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరుమీధుల ఉదయభాస్కరి, సర్పంచులు మాచర్ల కోటేశ్వరరావు, మోర్ల విజయలక్ష్మి, మోర్ల వెంకటేశ్వరమ్మతో కలసి ప్రారంభించారు. ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుడూ సీఎం జగన్ ఆలోచన మేరకు ఈ క్రీడలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వాలీబాల్, బ్యాడ్మింటన్ కబడ్డీ, ఖోఖో, క్రికెట్ క్రీడలు నిర్వహించారు. టీఎంరావు హైస్కూల్‌లో క్రీడలను సర్పంచ్ దారా రవికిరణ్మయి ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి జి. హనుమంతరావు, తహసీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు, వైస్ ఎంపీపీ మల్లోలు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: మండలంలోని గుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల, మండలంలోని 17 సచివాలయాల పరిధిలో మంగళవారం ఆయా గ్రామాల్లోని క్రీడా మైదానాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించారు. క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేశారు. క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డి, వాలీబాల్ క్రీడలకు 2,330మంది పేర్లు నమోదు చేసుకున్నారని తహసీల్దారు కె.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక సర్పంచ్ చెన్ను శివమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి చెన్ను కోటేశ్వరరావు, బీఎల్‌పీఓ తాతా శివశంకరరావు, మండల ప్రత్యేక అధికారి ఈదలవాడ తమ్మాజీరావు, ఎంఈవోలు పులి లాజర్, టి.నవీన్‌కుమార్, విద్యా కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్ పంచాయతీ కార్యదర్శి ఈవూరి విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పెరవలి(వేమూరు): కాపు కార్పొరేషన్ డైరెక్టర్, గ్రామ సర్పంచ్ దాది వెంకట లక్ష్మీ రాజ్యం పెరవలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారు. మండల జేసీఎస్ కన్వీనరు దాది సుబ్బారావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ యల్లమాటి మోహన్, జెడ్పీటీసీ గాజుల హేమలత, వైఎస్ ఎంపీపీ షేక్ బాజీ, కో-ఆప్షన్ మెంబరు సువర్ణరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

యడ్లపల్లి(వేమూరు): చుండూరు మండలంలోని యడ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్య మంగళవారం ప్రారంభించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆమె ఈ సందర్భంగా అన్నారు. సర్పంచ్‌లు షేక్ ముంతాజ్, పంచిపాటి ఏసు, మాజీ జెడ్పీటీసీ గాదె శివరామకృష్ణా రెడ్డి, ఎంపీటీసీలు షేక్ అబ్దుల్, అమర్తలూరు ప్రవీణ్, ప్రధానోపాధ్యాయుడు కుర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నగరం: గ్రామీణ క్రీడాకారుల నైపుణాన్ని వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం దోహదపడుతుందని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. స్థానిక శ్రీమత్తి రత్తయ్య స్మారకోన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ఎంపీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎం.ప్రమీల, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, ఎంఈఓ కొలసాని హరిబాబు పాల్గొన్నారు.

కర్లపాలెం: గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను నిర్వహిస్తోందని ఎంపీపీ యారం వనజ, డీపీవో దాసరి రాంబాబు అన్నారు. యాజలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను వారు ప్రారంభించారు. సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. ఎంవీవిరాజుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దారు జి.కేశవనారాయణరావు జ్యోతి ప్రజ్వలన చేసి, ఆటల పోటీలను ప్రారంభించారు. చింతాయపాలెం ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణరావు, ఈవోపీఆర్డీ శరత్‌బాబు, నల్లమోతువారిపాలెంలో ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు క్రీడలను ప్రారంభించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది క్రీడా ప్రాంగణాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

నిజాంపట్నం: క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా ఎంతో దోహదపడుతుందని ఎంపీటీసీ సభ్యుడు మోపిదేవి హరనాథబాబు అన్నారు. నిజాంపట్నం జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడలను ఆయన ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి సురేష్, తహసీల్దారు నెహ్రూబాబు, ఎంపీడీవో నాగలక్ష్మి, ఎంఈఓ శేషుగోపాల్, సర్పంచ్ కట్టా పోలేరమ్మ పాల్గొన్నారు.

రేపల్లె రూరల్: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రేపల్లె పట్టణంలోని 14 సచివాలయాల పరిధిలో మాంట్ ఫోర్ట్ స్కూలు గ్రౌండ్‌లో క్రికెట్, ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రి కళాశాల ఆవరణంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు ఉత్సాహంగా జరిగాయి. పట్టణం నుంచి క్రికెట్‌కు 9 జట్లు, బాల్‌బ్యాడ్మింటన్‌కు 24 జట్లు, కబడ్డీకి 2జట్లు, ఖోఖోకు 2 జట్లు పేర్లు నమోదు చేసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ విజయసారథి తెలిపారు. 23 గ్రామ సచివాలయాల పరిధిలో ఆయా సచివాలయాల పరిధిలోని పాఠశాల ఆవరణంలో క్రీడలు నిర్వహించారు. బాల్ బ్యాడ్మింటన్‌కు 111 జట్లు, కబడ్డీకి 19, ఖోఖోకు 66, వాలీబాల్‌కు 28, క్రికెట్‌కు 39 జట్లు పేర్లు నమోదు చేసుకున్నాయని ఎంపీడీవో శివపార్వతి తెలిపారు.



షటిల్ ఆడుతున్న సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు, ఏఎంసీ చైర్‌పర్సన్ శిరీష



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీకృష్ణయ్య



నిజాంపట్నంలో క్రీడలను తిలకిస్తున్న మోపిదేవి హరనాథబాబు

రంగా సేవలు అజరామరం



తుమ్మలలో వంగవీటి విగ్రహానికి నివాళి



రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అశోక్‌బాబు

రేపల్లె రూరల్: బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వంగవీటి మోహ నరంగా అందించిన సేవలు అజరామరమని వైఎస్సార్ సీపీ నాయకుడు గరికపాటి భానుకోటి అన్నారు. వంగవీటి మోహనరంగా వర్ధంతిని తుమ్మల గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కాపు సంఘ నాయకులు రేపల్లె ఆంజనేయులు, గాదె వెంకటేశ్వరరావు, రేపల్లె వేణు, దేవరకొండ అనిల్, గరికపాటి చక్రవర్తి, ఎం.కిషోర్ పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలిచిన వంగవీటి మోహనరంగా

కొల్లూరు: అణిచివేతకు గురవుతున్న పేదలకు అండదండలుగా నిలిచి, దివంగత ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా ఆదర్శ నేతగా నిలిచారని వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. రంగ వర్ధంతిని పురస్కరించుకుని పెసర్లంక-ఆవులవారిపాలెం అడ్డ రోడ్డు వద్దనున్న మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు పెత్తందారులు పేదలను అణచివేస్తూ పెత్తనం సాగిస్తున్న తరుణంలో రంగా పేదలకు అండగా నిలిచారన్నారు. పెసర్లంక వెళ్లిన వరికూటి అశోక్‌బాబుకు స్థానికులు రహదారి సమస్యను వివరించారు. రోడ్డు మరమ్మతులు చేయిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. కొల్లూరు లాక్ సెంటర్‌లో బలహీన స్థితికి చేరిన వంతెనలను పరిశీలించారు. వేమూరు మార్కెట్‌యార్డు చైర్మన్ ఉప్పు శిరీష, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ అయిల సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు బావిరెడ్డి వెంకట్రామయ్య, అమిరిశెట్టి శ్రీధర్, గాజుల్లంక పీఏసీఎస్ చైర్మన్ తూము నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి వంగవీటి కృషి

నగరం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వంగవీటి మోహన రంగా చేసిన సేవలు మరువలేనివని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. మండల కేంద్రమైన నగరంలో కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రంగా వర్ధంతిని నిర్వహించారు. రంగా చిత్రపటానికి ఎంపీపీ, పలువురు కాపు సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇంకోల్లు రామకృష్ణ, ఎంపీటీసీ ఉప్పాల వెంకటేశ్వరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మత్తి రవికుమార్, బుడ్డయ్య, కాపు సంఘ నాయకులు నాగం రంగా, నాగేశ్వరావు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

బాపట్ల అర్బన్: బాపట్ల పట్టణంలోని క్రిస్టియన్ పేటలో క్రిస్మస్ పండగ సందర్భంగా మంగళవారం పేదలకు దుప్పట్లను ఎమ్మెల్యే కోన రఘుపతి పంపిణీ చేశారు. కార్యక్రమ నిర్వాహకులను ఆయన అభినందించారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, చీరాల డీఎస్పీ ప్రసాదరావు, నత్తల డేవిడ్, ప్యార్లి సునీల్, పాల్‌రాజ్ కుమార్ బెనర్జీ మేనస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి గాయాలు



భట్టిప్రోలు: ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఓ వ్యక్తి తలకు తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం జరిగింది. వివరాల మేరకు.. ఐలవరానికి చెందిన దీవి మోహనకృష్ణ తన ద్విచక్ర వాహనంపై తెనాలి వెళ్తుండగా.. ఐలవరం-భట్టిప్రోలు మధ్య ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతనిని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అనంతరం 108 అంబులెన్స్‌లో తెనాలిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, వివరాలు సేకరించారు. మరో వాహనదారుడికి కూడా స్వల్ప గాయాలయ్యాయి.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బేతేలుపురం(వేమూరు): బేతేలు పురం గ్రామం ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం జరిగింది. ఉపాధ్యాయులు పెదపూడి ఆదాయం దంపతులను సత్కరించారు. గ్రామానికి బాపిస్టు చర్చి పాస్టరు సాండ్రపాటి యోహాన్ సహకారం ఉందన్నారు. పూర్వ విద్యార్థులు నంబూరు దేవదానం, శ్రీ కాంత్, పోతుల రోశయ్య, నంబూరు పేరయ్య పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రఘుపతి

బాపట్ల అర్బన్ : మండలంలోని పడమర బాపట్ల సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డును ఆవిష్కరించారు. పడమర బాపట్ల సచివాలయ పరిధిలో 1,122 మంది రూ.17,44,34,633లను సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినట్లు తెలిపారు. నూతన సచివాలయం నిర్మించామని, హెల్త్ వెల్‌నెస్ సెంటర్, ఆర్బీకే భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తెలుగుదేశం పార్టీ అధికారాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా.. ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుని ప్రజలను దగా చేయాలని చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ మండలాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు, బాపట్ల ఇన్‌చార్జి ఎంపీడీవో పులి శరత్‌బాబు, కార్యదర్శి రవికృష్ణ పాల్గొన్నారు.

ఈవీఎం పనితీరుపై ప్రజలకు అవగాహన



ఈవీఎంను పరిశీలిస్తున్న తహసీల్దారు మల్లికార్జునరావు

రేపల్లె రూరల్: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మల్లికార్జునరావు అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ నమోదు యంత్రం(ఈవీఎం)పై తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈవీఎంలో నియోజకవర్గాల వారీగా పోటీ చేసే అభ్యర్థుల గుర్తులను నమోదు చేయటం జరుగుతుందని, ఆయా గుర్తులతో కూడిన బటన్‌లతో పాటు నోటా బటన్ కూడా ఉంటుందని చెప్పారు. ఓటర్లు తమ అభ్యర్థిని ఎన్నికల కమిషన్ కేటాయించిన గుర్తు ద్వారా ఎన్నుకోవచ్చన్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో ఈవీఎం మిషన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈవీఎం పనితీరును పరిశీలించారు. అనంతరం పోలింగ్ అధికారులు గుర్రం మురళీమోహన్, కేపీ నాయుడు, లచ్చి కోటేశ్వరరావు కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఈవీఎంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

త్రిమూర్తుల స్వరూపమే దత్తాత్రేయ స్వామి



నగర సంకీర్తనలో ఫౌండేషన్ నిర్వాహకులు, సభ్యులు

ఐలవరం(భట్టిప్రోలు): సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఐలవరంలో సామూహిక పౌర్ణమి హారతులు నిర్వహించారు. స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నగర సంకీర్తన జరిపారు. మంగళ, బుధవారాల్లో రాత్రిళ్లు ఈ పౌర్ణమి హారతులు ఇవ్వనున్నట్లు ఎస్ఎస్ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ దత్తాత్రేయుడు మనకు జ్ఞానాన్ని అందించారని.. ఆయనను గురుదత్త స్వామిగా గురుపౌర్ణమి పర్వదినాన పూజించడం జరుగుతుందన్నారు. త్రిమూర్తులనూ పూజించిన ఫలితం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పి.నాగేశ్వరరావు, కేఎస్ ప్రసాద్, వి. కోటేశ్వరరావు, జి.జగన్‌మోహన్‌రావు, ఎ.వెంకట్రావు, డి.వెంకటేశ్వరరావు, డీవీవీ రమణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి



వ్రత పూజలో మహిళలు

చెరుకుపల్లి: శ్రీ మహాలక్ష్మీ దేవి స్వరూపిణి అనఘాదేవికి పూజలు నిర్వహించటం ద్వారా సకల సంపదలు ప్రాప్తిస్తాయని విజయవాడ నవాక్ష పీఠం మురళీ శివాచార్య అన్నారు. చెరుకుపల్లిలోని వీరరాఘవ పేటలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబ మందిరంలో దత్త జయంతి శాస్త్రోక్తంగా మంగళవారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కొందరు దంపతులు హోమగుండ పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో అనఘాదేవి అమ్మవారి ఆరాధన, వ్రతం చేపట్టారు. భకులకు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మల్లెల కృష్ణమూర్తి, అధ్యక్షుడు రావూరి ఆంజనేయులు, కార్యదర్శి దివి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామికి లక్ష బిల్వార్చన

బాపట్ల అర్బన్: శ్రీ శంకర విద్యాలయ వేద పాఠశాలలో దత్త జయం సందర్భంగా లక్ష బిల్వార్చన మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు దత్త నామ జపం చేస్తూ.. బిల్వ దళాలను వీధుల్లో ఊరేగించారు. ఉదయం గో పూజ, సహస్రనామార్చన నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దారు నెహ్రూబాబుకు వినతిపత్రం అందిస్తున్న సంఘ అధ్యక్షుడు రత్నబాబు

నిజాంపట్నం: వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మండల వీఆర్‌ఏ సంఘం అధ్యక్షుడు రత్నబాబు కోరారు. సమస్యలు పరిష్కరించాలని మంగళవారం తహసీల్దారు నెహ్రూ బాబుకు వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా పే స్కేల్ వర్తింపజేయాలని కోరారు. ఖాళీగా ఉన్న వీఆర్వో, వాచ్‌మెన్, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్, జీప్ డ్రైవర్ పోస్టులకు 30శాతం ఉన్న పర్సంటేజ్‌ని 70 శాతానికి పెంచాలని, తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు నాగుల్ మీరా పాల్గొన్నారు.

ముగిసిన ఏఎన్‌యూ వాలీబాల్ జట్టు శిక్షణ



తెనాలిఅర్బన్: అంతర్ కళాశాలల పోటీలలో పాల్గొననున్న ఆచార్య నాగార్జున యూనివర్శిటీ వాలీబాల్ జట్టు శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ నెల 22 నుంచి తెనాలి జేఎంజే కళాశాలలో శిక్షణ ఇచ్చినట్లు పీడీ డాక్టర్ అరుణ సుజాత తెలిపారు. బుధవారం నుంచి జరగనున్న పోటీల్లో జట్టు పాల్గొనున్నట్లు చెప్పారు. జట్టు కోచ్‌గా రవీంద్ర, మేనేజర్‌గా తాను వ్యవహించనున్నట్లు తెలిపారు.